కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాముడు

అయిజ, జూలై 24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అయిజ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని మ్యారీగోల్డ్ హోటల్లో కేటీఆర్ జన్మదినం సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నడిగడ్డలో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు రాముడు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్, నాగేశ్ తదితరులు ఉన్నారు.

రుణమాఫీ కోసం సీఎంను కలిసిన ఎమ్మెల్యే

సీఎం రేవంత్‌రెడ్డిని అలంపూర్ ఎమ్మెల్యే బుధవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా పంటరుణాలు తీసుకున్న రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని సీఎంను ఎమ్మెల్యే కోరారు.
– అలంపూర్, జూలై 24

సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే విజయుడు

మంత్రి కొండా సురేఖను కలిసిన అర్చకులు

అమ్మవారి శాలువా, ప్రసాదం అందజేస్తున్న ఈవో, అర్చకులు, మాజీ ఎమ్మెల్యే

అలంపూర్, జూలై 24: ఆగస్టు 2న జోగుళాంబ అమ్మవారికి నిర్వహించే శాఖాంబరి అలంకరణోత్సవం, బాలబ్రహ్మేశ్వర స్వామికి నిర్వహించే ఆరుద్రోత్సవ కార్యక్రమాలకు హాజరుకావాలని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖను ఆలయ ఈవో పురేందర్‌కుమార్, ముఖ్య అర్చకులు ఆనంద్‌శర్మ, విక్రాంత్ శర్మ కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో మంత్రిని మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో కలిశారు. అమ్మవారి ప్రసాదాలు, కుంకుమ, ప్రతిమ అందజేసి పూల మాల, శాలువాతో సన్మానించారు. అనంతరం క్షేత్రం అభివృద్ధికి దేవదాయ శాఖ తరపున అవసరమైన నిధులు విడుదల చేయాలని వినతిపత్రం అందజేశారు. ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిండానికి నిపుణులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.

రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన కాంగ్రెస్

• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

ఖిల్లాఘనపురం/పెద్దమందడి, జూలై 24: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ పేరిట రైతులను మోసం చేస్తుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బెస్తగేరిలో నిర్వహించిన చండీయాగం, శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పడేమో రూ.లక్ష మాఫీ చేసి గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. ఇప్పటి వరకు నిజమైన రైతులకు ఎంతమందికి రుణమాఫీ చేశారో చెప్పడం లేదన్నారు. చాలామందికి రూ.లక్ష రుణమాఫీ కోసం బ్యాంకులు, ఏవో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. అలాగే పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లికి చెందిన దర్గా నిర్వాహకులు హన్నన్ కుటుంబ సభ్యులు హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా బుధవారం మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామానికి చెందిన నాగిరెడ్డి సాగు చేస్తున్న కూరగాయల పంటలు పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.279 of 2019
Between :
SHRIRAM CHITS (P) LTD., Wanaparthy Branch, Rep. by it's: MANAGER & AUTHORIZED SIGNATORY Sri N. Ramesh Babu, S/o. Jagannatham, aged 44 years, R/o. Mahabubnagar. ... DISPUTANT/CLAIMANT
AND
1. Mudavath Rukhmini, W/o M. Krishna, aged about 37 years, R/o. H. No. 1-97, Tellarallapally Thanda, Pangal Mandal, Mahabubnagar Dist.
2. M. Krishna, S/o Mooneya, aged about 43 years, Occ: SGT, PS Bondapally, MP Pangal, Wanaparthy, R/o. H.No. 1-97, Tellarallapally Thanda, Pangal Mandal, Mahabubnagar Dist.
3. K. Shankar, S/o, K. Chandru, aged about 37 years, Occ: School Asst., ZPHS Narsaipally, R/o H. No. 1-81, Tellarallapally Thanda, Pangal Mandal, Wanaparthy, Mahabubnagar.
4. K. Govindu, S/o K. Surya, aged about 41 years, Occ: SGT, Gopalpur, MP Pangal, Wanaparthy, R/o H.No.1-17, Tellerallapally Thanda, Pangal, Mahabubnagar.
5. M. Chandru, S/o Bheemla, aged about 43 years, Occ: SGT, PS Vengalaipally, Pangal, Wanaparthy, R/o H.No.1-66, Tellarallapally Thanda, Pangal, Wanaparthy. ...OPPONENTS

Sub: Claim for Recovery of Rs. 5,62,208/- (Rupees Five Lakhs Sixty Two Thousand Two Hundred and Eight Only)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 27-07-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

స్కూల్ బస్సుపై రాళ్లు

వడ్డేపల్లి, జూలై 24: విద్యార్థులను తీసుకెళ్లడానికి మద్దూరుకు వెళ్లిన ఎస్‌ఆర్ హెచ్‌ఎస్ బస్‌పై గ్రామంలో కొందరు అకతాయిలు ఉద్దేశపూర్వకంగా రాళ్లు రువ్వారు. ఈ ఘటనలో విద్యార్థులకు ఎటువంటి గాయాలు కాలేదు. బస్సు అద్దాలు పగిలిపోయాయి. ఈ మేరకు అకతాయిలపై చర్యలు తీసుకోవాలని బాధితులు శాంతినగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినది
పుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు 53, నివాసము: ఇంటి నెం. 1-5-73/2/బి, న్యూటౌన్, మహబూబ్ నగర్ జిల్లా గారి సర్వే నెం. 565/ఈ విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) పత్రాలు కలిగి ఉన్న అగ్రికల్చర్ ఆస్తికి సంపూర్ణ యజమాని, సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయునది ఏమనగా. సర్వే నెం.565/ఈ, విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం.1830/2021 వారం రోజుల క్రితం పోయినది. కావున ఎవరికైన దొరికినచో అట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ కాపీలను ఈ క్రింది అడ్రస్‌కు పంపగలరు.
పుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం.1-5-73/2/బి, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సెల్ నెం. 9346794570.

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

గుండెల నిండా జననేత జన్మదిన వేడుక

• బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్
• ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు
• జిల్లాలోని దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేసిన శ్రేణులు

వనపర్తి జిల్లాకేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధరూర్‌లో..

అయిజలో..


గట్టులో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి, జూలై 24: మలిదశ ఉద్యమంలో యువతకు స్ఫూర్తిగా నిలిచిన కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడంపై సంతోషంగా ఉందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నివాసంలో కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్‌తో కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం జిల్లా దవాఖానలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గట్టుయాదవ్ మాట్లాడుతూ.. మా భవిష్యత్ తరాల నాయకుడు, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం చేస్తున్న కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయూరారోగ్యాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, లక్ష్మయ్య, అశోక్, పరంజ్యోతి, కౌన్సిలర్స్ బండారు కృష్ణ, తిరుమల్, నీలస్వామి, గిరి, రహీం, సునీల్, నర్సింహ, యుగంధర్‌రెడ్డి, రమేశ్, మురళి, రవి, కవిత, జోహెబ్, మన్నెం, పాషా, బాలయ్య, చంద్రయ్య, అఖిలేంద్ర, సుబ్బు, మహేశ్, శ్రీను, ఇంతియాజ్, హలీం, శ్రీను, సత్యం, రవి తదితరులు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, జూలై 24: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్ నివాసంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్‌చేశారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ మాట్లాడుతూ.. ఐటీ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ తెలంగాణలో అనేక కంపెనీల ఏర్పాటుకు కృషి చేసి ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రాజ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు షానవాజ్‌ఖాన్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చిన్న బాలరాజు, ఉపాధ్యక్షుడు జింక రవి, నాయకులు రాజేశ్, పురుషోత్తం, శ్రీను, కార్యకర్తలు ఉన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, జూలై 24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా పార్టీశ్రేణులు బుధవారం కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో సేనాపతి, పురుషోత్తంరెడ్డి, రాములు, నాగభూషణం, వెంకటన్న, మండల అధికార ప్రతినిధి సింగిరెడ్డి కురుమూర్తి, రమేశ్ పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిలాఘనపురం, జూలై 24: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటమెరుగని జననేత కేటీఆర్

అయిజ, జూలై 24: తెలంగాణ ఉద్యమ నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించి ఓటమెరుగని జననేతగా పేరు సుస్థిరం చేసుకున్న గొప్ప నేత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా నాయకురాలు ప్రేమలత అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం పట్టణంలోని పీహెచ్‌సీలో గర్భిణులు, బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు చిన్న, రాజు, ఆనంద్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, జూలై 24: మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఆదిశిలా క్షేత్రంలో కేటీఆర్‌పై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాతబస్టాండ్ వద్ద పటాకులు కాల్చారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు బస్వరాజు, తిరుమల్‌నాయుడు, మోనేశ్, పరశురాముడు, అబ్బు, గోవిందు, మల్దకల్, హనుమంతు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, జూలై 24: స్థానిక బీఆర్ఎస్ నాయకులు కేక్‌కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, విశ్వేశ్వర్, ప్రశాంత్, నరోత్తంరెడ్డి, శ్రీనివాసులు, అయ్యన్న, భాస్కర్, శ్రీనివాస్, వినోద్‌సాగర్, నెహ్రూ, బాబా, సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తిరుపతయ్య, కౌన్సిలర్లు, డైరెక్టర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, జూలై 24: స్థానిక పీహెచ్‌సీలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాములు, కౌన్సిలర్ చిన్నఎల్లారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ మండలంలో..

ఆత్మకూరు, జూలై 24: మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ నేతృత్వంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, తాజామాజీ ఎంపీపీ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యమ నాయకుడు, జననేత, అభివృద్ధి ప్రదాతగా కేటీఆర్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. రాష్ట్రాన్ని ఐటీలో మేటీగా నిలబెట్టిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందన్నారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు కేకును పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, జూలై 24: మండలకేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతునాయుడు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి దవాఖానలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజునాయుడు, యూత్ నాయకులు తిరుమలేశ్, మోనేశ్‌మారోజ్, వెంకటేశ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గట్టు మండలంలో..

గట్టు, జూలై 24: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో రోగులకు బీఆర్ఎస్ నాయకులు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బస్వరాజు, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, బాసుగోపాల్, రాజునాయుడు, మాచర్ల లోకేశ్, బాసు బొజ్జయ్య, నాగరాజు, వీరేశ్, గట్టు వెంకటేశ్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎంగిలి మెతుకులకు ఆశపడే ఫిరాయింపు

• బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజయ్‌కుమార్

గద్వాలలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజయ్‌కుమార్

గద్వాల, జూలై 24: సీఎం రేవంత్‌రెడ్డి చల్లే ఎంగిలి మెతుకులకు ఆశపడి ఎమ్మెల్యేలు పార్టీలు మారుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కురువ విజయ్‌కుమార్ ఆరోపించారు. బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ తల్లికి దండా వేసి కేక్‌కట్ చేశారు. అనంతరం జిల్లా దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీని వదిలిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నైతిక విలువలుంటే వెంటనే తమ పదవులకు రాజీనామా చేసి ఎన్నికల బరిలో నిలవాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే ఉపఎన్నికకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గద్వాల ఎమ్మెల్యే తన స్వార్థం కోసమే పార్టీ మారాడని ఆరోపించారు. గద్వాల ఎమ్మెల్యే నైతిక విలువలతో కూడిన రాజకీయం చేయాలంటే తక్షణమే బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే కేటీఆర్, హరీశ్‌రావు నడిగడ్డ పర్యటన చేస్తారని.. అప్పుడు ఇక్కడ జరిగిన అభివృద్ధి, పార్టీకి ద్రోహం చేసినవారి గురించి వివరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్, మక్బూల్, దానం, మత్తాలి, బీచుపల్లి, ప్రతాప్‌రెడ్డి, భీమన్న, రమేశ్, మాజ్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

కొత్తకోటలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పెబ్బేరులో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

అమరచింతలో కేక్ తినిపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

శ్రీనివాసులుచారిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

కొత్తకోట, జూలై 24: మండలంలోని మిరాసిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ పసుపుల కృష్ణయ్య తల్లి బుడ్డమ్మ మంగళవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం బుడ్డమ్మ పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పెద్దమందడి మండలం దొడగుంటపల్లికి చెందిన శ్రీనివాసులుచారి తల్లి గోవిందమ్మ ఇటీవల మృతి చెందడంతో దశదినకర్మలో పాల్గొని పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు భీమన్ననాయుడు పాల్గొన్నారు.

నెమలి అప్పగింత

అయిజ, జూలై 24: అడవుల్లో ఉండాల్సిన నెమలి దారి తప్పి పట్టణంలోని పాత బస్టాండ్ పరిసరాల్లో సంచరిస్తుండగా స్థానిక యువకుడు అయిజ పోలీసులకు అప్పగించారు. బుధవారం సాయంత్రం పాత బస్టాండ్‌లోని ఇండ్లపై సంచరిస్తుండగా యువకుడు వీరేశ్ పట్టుకుని హెడ్ కానిస్టేబుల్ జయన్నకు అప్పగించారు. నెమలి అనారోగ్యంతో ఎగరలేక ఉండడంతో పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. నెమలికి పశువైద్యులతో చికిత్స అందించి, అటవీశాఖ అధికారులకు అప్పగిస్తామని ఎస్సై విజయ్ భాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో యువకుడు రమేశ్, పోలీసులు పాల్గొన్నారు.

వనపర్తి మహిళకు అరుదైన శస్త్రచికిత్స

వనపర్తి, జూలై 24: జిల్లా కేంద్రాన్నికి చెందిన ఓ మహిళకు హైదరాబాద్‌లోని వెలెనెస్ దవాఖానలో అరుదైన శస్త్ర చికిత్స అందించినట్లు దవాఖాన వైస్ ప్రెసిడెంట్ అశోక్‌కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్‌లో బాధితురాలితో కలిసి శస్త్ర చికిత్సకు సంబంధించిన వివరాలను ఇంటెన్నివిస్ట్ వైద్యుడు కార్తిక్‌తో కలిసి వివరించారు. బాధితురాలికి పట్టణంలోని ఓ దవాఖానలో సిజేరియన్ కావడంతో చిన్నపేగుకు కొంత గాయమైంది. దీంతో ఇన్‌ఫెక్షన్ అయి చిన్నపేగుకు రంధ్రం పడింది. వారు హైదరాబాద్‌లోని వెల్‌నెస్ దవాఖానను సంప్రదించగా అన్నిరకాల పరీక్షలు నిర్వహించి రెండు నెలలపాటు సర్జరీలు చేసి ఇన్‌ఫెక్షన్ తగ్గించి ప్రాణం కాపాడారు. ఎంతో ఖరీదైన వైద్యం అయినప్పటికీ బాధితురాలి పరిస్థితులను గమనించి దవాఖాన యాజమాన్యం పూర్తిస్థాయిలో ఫీజు మినహాయించిందని తెలిపారు. అలాగే జర్నలిస్టులకున్న ఆరోగ్య బీమా కింద హైదరాబాద్‌లోని ఆరు దవాఖానల్లో ఫ్రీ కన్సల్టెంట్‌తోపాటు అన్నిరకాల వైద్యపరీక్షలకు 50శాతం మినహాయింపు ఇవ్వడమేకాక సర్జరీలను ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెల్‌నెస్ దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

• *జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్*

ఇటిక్యాల, జూలై 24: మనప్రాంతంలో ఆయిల్‌పాం సాగు చేపట్టిన రైతులకు పంటసాగులో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉద్యావన శాఖ అధికారులు కృషిచేయాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. మండలంలోని షాబాదా, మునుగాలలోసాగుచేసిన ఆయిల్‌పాం తోటలను కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు మొక్కలు అందజేసినప్పటి నుంచి అంతర పంటల సాగును ప్రోత్సహించేలా వారికి సూచనలివ్వాలన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు తమకు మూడో సంవత్సరం పంటసాగు ప్రోత్సాహక నగదు జమకాలేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పంట మార్కెటింగ్‌పై అపోహలు తొలగిపోవుటకు బీచుపల్లి విజయవర్దనే ఆయిల్‌మిల్లు పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తిచేస్తే పంటసాగుకు రైతులు ముందుకు వస్తారని కలెక్టర్‌కు విన్నవించారు.

జిల్లా ఉద్యావనశాఖ అధికారి అక్బర్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం జిల్లాలో మూడువేల ఎకరాల్లో ఆయిల్‌పాం సాగు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకొన్నామన్నారు. అందుకు నర్సరీలో మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారులు రాజశేఖర్, ఆయిల్ మిల్లు అసిస్టెంట్ మేనేజర్ వెంకటేశ్, మండలస్థాయి ఉద్యాన శాఖ అధికారులు, ఆయిల్‌మిల్ సిబ్బంది ఉన్నారు.

ఆయిల్‌పాం సాగుపై అవగాహన కల్పించాలి

ఎర్రవల్లి చౌరస్తా, జూలై 24: ఆయిల్ పాం సాగుపై జిల్లాలోని ప్రతి రైతుకు అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ సంతోష్ తెలిపారు. ఎర్రవల్లి మండలంలోని కొండపేటలో రైతు ప్రహ్లదచారి 8ఎకరాలలో సాగుచేసిన ఆయిల్ పాం తోటను కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ పాం తోటను క్షుణ్ణంగా పరిశీలించి రైతుతో సాగు, డ్రిప్‌పై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తిమ్మాపూర్‌లో ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ పాం నర్సరీ మొక్కను నాటారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి అక్బర్‌అలీ, చంద్రశేఖర్, అధికారులు, టీజీపెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

మునుగాలలో గెలలను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

వనపర్తికి మొదటి ప్రాధాన్యం

• రాష్ట్ర స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శివసేనారెడ్డి

వనపర్తి టౌన్, జూలై 24: క్రీడాపరంగా ముఖ్యమంత్రి నియోజకవర్గం తర్వాత వనపర్తి అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్ర స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర క్రీడల చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి వనపర్తికి వచ్చారు. ముందుగా ఆయన పెద్దగుడెంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మర్రికుంట నుంచి కొత్త బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో సింథటిక్ ట్రాక్, వాకింగ్ టర్ఫ్ కోర్ట్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. అనంతరం హాకీ అసోసియేషన్, ప్రజాప్రతినిధులు శివసేనారెడ్డిని శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్ చైర్మన్ కృష్ణ, సభ నిర్వాహకులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శివసేనారెడ్డి

మొక్కలే మనకు జీవనాధారం

• *డీఎస్పీ సత్యనారాయణ*

ఎర్రవల్లి చౌరస్తా, జూలై 24: మొక్కలే మానవ మనుగడకు జీవనాధారమని డీఎస్పీ సత్యనారాయణ తెలిపారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా కోదండాపూర్ పీఎస్‌ను డీఎస్పీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీఐ రవిబాబు, ఎస్సై స్వాతి, పీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిగ్రామంలో మొక్కలు నాటాలి

వడ్డేపల్లి, జూలై 24: వర్షాలు కురుస్తున్నందున ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని డీఆర్‌డీవో నర్సింహారావు సూచించారు. మండలంలోని జూలేకల్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని సూచనలు చేశారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా తనగలలో హార్టికల్చర్ పంటలను పరిశీలించారు. రైతులు హార్టికల్చర్ పంటలను వేయాలని, ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు పొంది లాభాలు గడించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వడ్డేపల్లి కస్తూర్బాలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణ, ప్రత్యేకాధికారి పద్మ, ఏపీవో కుమార్, ఏపీఎం మహేశ్, టీఏ మహేశ్వర్‌రెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరు వరకు నాటాలి

మల్దకల్, జూలై 24: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో నెలాఖరు వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో కాంతమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆర్అండ్‌బీ రోడ్డుకు నాటుతున్న మొక్కలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ, ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థుల మరుగుదొడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్ఎంకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ నర్సన్న, ఏపీవో సుజాత, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై పెట్రేగిపోతున్న ఆకృత్యాలు

వనపర్తి, జూలై 24: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మహిళలపై అకృత్యాలు పేట్రేగిపోతున్నా హోంశాఖను అంటిపెట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు ఉన్నారని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ బంకెట్ హాల్‌లో నిర్వహించిన మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశానికి హాజరై మాట్లాడారు. తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు హోంశాఖ నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ, మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర సహాయ కోశాధికారి జ్యోతి, పట్టణాధ్యక్షుడు రాము పాల్గొన్నారు.

పేకాట వ్యవహారంపై ప్రత్యేక విచారణ

• ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, జూలై 24: ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న పేకాట వ్యవహారంలో అధికారులపై వస్తున్న ఆరోపణపై ప్రత్యేక విచారణ చేపడుతున్నట్లు ఎస్పీ శ్రీనివాసరావు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉండవల్లి సమీపంలో కొందరు పేకాడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, పోలీస్ అధికారులు దాడులు చేసి నగదును సీజ్ చేసి వ్యక్తులపై కేసులు నమోదు చేయగా.. పోలీసులు అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ప్రత్యేక విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. అదనపు ఎస్పీ గుణశేఖర్‌ను విచారణ అధికారిగా నియమించి విచారణ నిర్వహిస్తామన్నారు. పోలీసులు, సిబ్బందిపై ఆరోపణలు నిజమని తెలితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

ఉత్తమ 108 టెక్నీషియన్‌గా శశి

వనపర్తి, జూలై 24: జిల్లా కేంద్రంలోని 108 సర్వీస్‌లో పదేండ్లుగా పనిచేస్తున్న శశికుమార్ బుధవారం ఉత్తమ 108 టెక్నీషియన్‌గా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో 108 సర్వీస్‌లో చేస్తూ అత్యవసర సమయంలో గర్భిణులకు అంబులెన్స్‌లోనే నార్మల్ డెలివరీ సేవలందించారు. బుధవారం హైదరాబాద్‌లోని 108 ఆఫీస్‌లో శశికుమార్ సీఈవో ఖలీద్, ప్రోగ్రాం మేనేజర్ మహబూబ్ నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. అలాగే ఉత్తమ పైలెట్‌గా మహేశ్ ఎన్నికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఎంఈ రత్నం, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నేత ముందస్తు అరెస్టు

అమరచింత, జూలై 24: అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి 33శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు వెళ్లకుండా బుధవారం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడిచిపెట్టినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగ సమస్యలను వినేందుకు సమయం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.